తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

గ్రామ సచివాలయ వ్యవస్థ

పనితీరు అద్భుతం

జాతీయ వర్కషాపుకు హాజరైన డెలిగేట్స్ కితాబు
15వ ఫైనాన్స్ రూ.1000 కోట్లు నిధులు విడుదల
రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ సూర్యకుమారి

చెర్లోపల్లి గ్రామ సచివాలయంలో సచివాలయ సేవలను తెలుసుకొంటున్న డెలిగేట్స్, మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర పం చాయతీరాజ్ కమిషనర్ సూర్యకుమారి

తిరుపతిరూరల్, జనవరి 20 ప్రభాతవార్త:

రాష్ట్రంలో గ్రామ సచివాలయ వ్యవస్త పనితీరు అద్భుతమని పంచాయతీరాజ్ కార్యశాలలో పాల్గొన్న డెలిగేట్స్ కితాబు ఇచ్చారని రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ సూర్యకుమారి తెలిపారు. శనివారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో కమిషనర్ మీడియాకు వివరించారు. రెండురోజుల పాటు పంచాయతీరాజ్ వ్యవస్థ, హెల్థీ విలేజ్, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై కార్యశాల నిర్వాహణ చేపట్టి, ఇతర రాష్ట్రాలతో సరిచూసి ఇంకా మన రాష్ట్రంలో ఏమైనా చేయాల్సినవి ఉన్నాయని, పరిశీలనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో అమలౌతున్న డిబిటి విధానం, పథకాలు, పింఛన్లు డోర్ డెలవరి వంటివి బాగున్నాయని చెప్పారని తెలిపారు. క్షేత్రస్థాయిలో గ్రామ సచివాలయ వ్యవస్థ పరిశీలనకు 4బృందాలుగా పర్యటించారన్నారు. ఎల్లమండ్యంలో మహారాష్ట్ర గుజరాత్, దాదర్ నాగర్ హవేలీ, డామన్ దయ్యు, పశ్చిమ బెంగాల్, తమిళనాడు పుదుచ్చేరి డెలిగేట్స్ 53మంది, తనపల్లిలో అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, త్రిపుర, కర్ణాటక, సిక్కిం డెలిగేట్స్ 47మంది చెర్లోపల్లి, ఉత్తరప్రదేశ్, హిమాచల్ప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణా డెలిగేట్స్ 48మంది, తొండవాడ చత్తీస్గడ్, జమ్మూకాశ్మీర్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, కేరళ డెలిగేట్స్ 49మంది బృందాలుగా సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ విలేజ్ క్లినిక్స్ అధికారులతో సిబ్బందితో ముఖాముఖీ నిర్వహించి, వాటి పనితీరును తెలుసుకున్నారు. 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ.1000 కోట్లు నేడు విడుదల అయ్యాయని, ఆ నిధులను పంచాయతీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో విడుదలైన రూ.1000 కోట్లు ఇంకా 18 శాతం ఖర్చు చేయలేదని, ఆలస్యం లేకుండా ఇప్పటికే శిక్షణ ఇచ్చామని సర్పంచ్లు, సెక్రటరీలు పంచాయతీల అభివృద్ధికి వెచ్చించాలని సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త:

రహదారి భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం గత 35 సంవత్సరాలుగా జనవరి నెలలో రహదారి భద్రత మాసంను నిర్వహిస్తోందని కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పీ రిశాంత్రెడ్డిలు పేర్కొన్నారు. జిల్లా పోలీస్ గ్రౌండ్స్లో శనివారం కలెక్టర్ సగిలి షన్మోహన్ ఎస్పీ రిశాంత్రెడ్డితో కలిసి రహదారి భద్రత మాసోత్సవాల బ్యానర్లు, గోడ పత్రిక, కరపత్రాలను ఆవిష్కరించారు.

బోగస్ ఓట్ల ఎఫెక్ట్!

ఇక ఎందరో?

- చేతులేత్తుస్తున్న రాజకీయ గాడ్ఫాదర్లు
- వణుకుతున్న వత్తాసు అధికారయంత్రాంగం

తిరుపతి,ప్రభాతవార్తన్యూస్నెట్వర్క్:

రాష్ట్రంలోనేకాదు...దేశంలోనే ఎక్కడా జరగని వింతధోరణిలో తిరుపతి పార్లమెంటరీ 2021లో జరిగిన ఎంపి ఉప ఎన్నికల్లో బోగస్ ఓట్ల పాపం అధికారులకు శాపంగా మారింది. ఈ బోగస్ ఓట్లు నమోదు, దొంగ ఓటరుకార్డుల తయారీతో దొంగ ఓట్లువేసిన ఓటర్లు ఊరటచెందగా, దొంగ ఓట్లకు ఉసిగొల్పిన రాజకీయనేతలు తెరచాటులో దాక్కోగా పాపంచేసిన రెవెన్యూ, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు శాపంగా మారింది. ఈ అక్రమాల లొసుగుల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ ఆధారాల మేరకు ఇప్పటికే 2021లో తిరుపతి కమిషనర్, ప్రస్తుతం సస్పెండ్కు గురైన అన్నమయ్యజిల్లా కలెక్టర్ పిఎస్ గిరీష సస్పెండ్తో మొదటి వికెట్ పడింది. ఇక తాజాగా ఇద్దరు తాశీల్దార్లపై ప్రస్తుతం తిరుపతి కలెక్టరేట్లో ఏఓగా పనిచేస్తున్న ఎం.జయరాములు 2021 ఉప ఎన్నికల్లో ఏఈఆర్ఓగా,తిరుపతి అర్బన్ తాశీల్దార్గా వ్యవహరించారు. తిరుపతి అర్బన్ మండలం డిప్యూటీ తాశీల్దార్గా ఎన్నికల్లో పాల్గొన్న ,ప్రస్తుతం పుత్తూరులో డిటి)గా పనిచేస్తున్న ఆయనను ఎన్నికల కమిషన్ సస్పెండ్చేయించింది.

ఉప ఎన్నికలకు బోగస్ ఓట్లుతయారీలో సహకరించిన అధికారులను గుర్తించిన కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తిరుపతి డివ్యూటీ మేయర్ చంద్రమౌళీశ్వరరెడ్డి, తిరుపతి ఆర్డిఓ కనకనరసారెడ్డిలను సస్పెండ్ చేసేదిశగా ఆదేశాలు వెలువడ్డాయి. వీరికి సహకరించినట్లు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఔట్సోర్సింగ్ సిబ్బందిపై తాజాగా మున్సిపల్ కమిషనర్ పదిరోజుల క్రిందట జనవరి 7వతేదీ ఈస్టు పోలీసులకు ఫిర్యాదు చేయడం వెనుక ఆంతర్యమేమిటనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. 2021వ సంవత్సరంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఔట్సోర్సింగ్లో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్లు ప్రతాప్నాయక్, శివకుమార్, విజయకుమార్లు ఎలక్షన్ ఫోటో ఐడెంటిటీ కార్డు (ఎఫిక్)బోగస్ కార్డుల తయారీకి సహకరించారనేది ఈ ఫిర్యాదు కథనం.అయితే తమకు ఎలాంటి పాపం తెలియదని ఈ ఉద్యోగులు చెబుతున్నారు.

స్మార్ట్సిటీ తిరుపతినగరంలో 2021లో జరిగిన తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల్లో భారీగా బోగస్ ఓట్లు నమోదు చేయించి, దొంగ ఓటరు కార్డులను సృష్టించిన ఘటనలో అసలు దొంగలు ఎవరనే విషయం ఇప్పుడు సంచలనం రేకెత్తిస్తోంది. ఎంపి ఉప ఎన్నికలకు ముందే 34వేల బోగస్ ఓటరుకార్డులు తయారుచేసినా, ఎఫిక్ కార్డులు మార్పింగ్ చేయడం వెనుక తిమింగళాల హస్తం ఎవరిదనే చిక్కుముడి వీడటం లేదు. ఎఫిక్ కార్డుల తయారీలో చిరు ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం కాదని,రెవెన్యూ యంత్రాంగంలో,తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లో తిమింగళాలయిన అధికారులను గుర్తించి, వీరిని దొంగ ఓట్లు నమోదులో ఒత్తిడిచేసిన రాజకీయనాయకుల పేర్లు కూడా వెలుగుచూడాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. మొత్తంమీద తిరుపతిలో బోగస్ ఓట్ల నమోదులో, ఎఫిక్ కార్డులు తయారీ ఘటనలో మరెంతమంది అధికారులు ఇంటికి వెళతారనేది మాత్రం అధికారవర్గాల్లో విస్తుగొల్పేహాట్ టాపిక్గా మారింది. త్రాడే పామై కరచిన చందంగా బోగస్ ఓట్లు ,దొంగ ఓటరుకార్డులు తయారుచేయించేలా చూసిన రాజకీయనేతలు ఈ అధికారులను కాపాడటంలో చేతులేత్తయడం కొసమెరుపు.

అంగన్వాడీ వర్కర్లు

ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి

ఎఐటియుసి, సిఐటియుసి, ఐఎఎఫ్టియు నాయకులు పిలుపు

అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు సంఘీభావంగా వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో రాస్తారోకో

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు 40 రోజుల పాటు చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా శనివారం ఎఐటియుసి, సిఐటియుసి, ఐఎఎఫ్టి రాష్ట్ర సంఘాల పిలుపు మేరకు శనివారం చిత్తూరు ప్రకాశం హైరోడ్డులోని మాక్సీ షాపు ఎదుట రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల కనీస వేతనం పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలని, గ్రాడ్యుటీ, ఉచిత ఇన్సురెన్స్ బీమా కల్పించాలని 40 రోజులుగా సమ్మె చేస్తున్న వీరికి సమస్యను ప్రభుత్వం పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఐటియుసి నాయకులు దాసరి చంద్ర, ఎఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రమాదేవి, జిల్లా సిఐటియు కార్యదర్శి కె.సురేంద్రన్, ఎఎఫ్టియు జిల్లా నాయకులు ఎన్.సురేంద్రనాథ్, ఎఐటియుసి నాయకులు రఘు, కృష్ణ, దేవిడ్, జయశంకర్, సురేష్, సుబ్రమణ్యం, సిఐటియు నాయకులు వీరప్ప, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంపి గురుమూర్తి ఎన్నికను రద్దుచేయండి

అధికారంలోకి రాగానే మూడునెలల్లో విచారణ కమిటీ
తెలుగుయువత రాష్ట్రఅధికారప్రతినిధి కంకణాల

తిరుపతి,జనవరి 20ప్రభాతవార్త:

తిరుపతి పార్లమెంట్కు 2021లో జరిగిన ఉప ఎన్నికల్లో భారీగా దొంగ ఓట్లు నమోదు చేయించి, ఆఓట్లతో గెలిచిన తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి ఎన్నికను రద్దు చేయాలని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజినీకాంత నాయుడు డిమాండ్ చేశారు. అధికారపార్టీ నేతలు అప్పట్లో భారీగా దొంగ ఓట్లు నమోదు చేయించి, బోగస్ ఎఫిక్ కార్డులతో బయటిప్రాంతాల ఓటర్లును తీసుకువచ్చి ఓట్లువేయించారని, దొంగ ఓట్లను గుర్తించిన కేంద్ర ఎన్నికల సంఘం సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే తిరుపతి కమిషనర్గా పనిచేసిన మంచి అధికారి పిఎస్ గిరీషాను,మరో ఇద్దరు రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. అధికార దాహంతో దొంగ ఓట్లు ఒత్తిళ్ళకు గురిచేసి దొంగ ఓట్లు నమోదు చేయించిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దొడ్డిదారిలో గెలిచిన ఎంపికి అన్ని రకాల అండగా నిలిచిన నేతలు బయటకు రావాలన్నారు.తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ముగ్గురు ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై పోలీసు కేసు నమోదు చేయించి, ఉద్యోగం నుండి తప్పించినంత మాత్రాన దొంగ ఓట్లునమోదులో నేతలు తప్పించుకోలేరన్నారు. దొంగ ఓట్లు నమోదు చేయించిన వారిపై కేంద్ర ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. శనివారం తిరుపతి ప్రెస్క్లబ్లో మీడియాసమావేశంలో తెలుగుయువత రాష్ట్రఅధికారప్రతినిధి కంకణాల రజినీకాంత్నాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్యాదవ్, దినేష్, వెంకటేశ్,లోకేష్, అన్నామలై పాల్గొన్నారు.

క్రీడల నిర్వహణకు అనుగుణంగా

చిత్తూరు పోలీస్ గ్రౌండ్ నిర్మాణం

పోలీస్ గ్రౌండ్ను ప్రారంభించిన కలెక్టర్ సగిలి షన్మోహన్

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త:

అన్ని క్రీడల నిర్వహణకు అనుగుణంగా చిత్తూరు పోలీస్ గ్రౌండ్ను నిర్మించడం సంతోషంగా వుందని కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. ఎస్పీ రిశాంత్రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన చిత్తూరు పోలీస్ గ్రౌండ్ను కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పీ రిశాంత్రెడ్డిలు శనివారం తెల్లవారుజాము ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సగిలి షన్మోహన్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఇంతటి చక్కటి గ్రౌండ్ను నిర్మించి పూర్తి చేసిన ఎస్పీ రిశాంత్రెడ్డిని అభినందించారు. నగర పరిసర ప్రాంతంలో ఇలాంటి గ్రౌండ్ను తయారు చేసి అందరికి అందుబాటులో వుంచడం సంతోషంగా వుందన్నారు. ఎస్పీ రిశాంత్రెడ్డి మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఒక చక్కటి క్రీడా మైదానం ప్రారంభించడం, ఈ క్రీడా మైదానంలో ఒక్క క్రికెట్ ఆట కాకుండా ఇతర క్రీడలు సైతం ఆడే విధంగా గ్రౌండ్ను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు, సిబ్బందిలో శారీరక ధృఢత్వం పెంపొందించే విధంగా ఈ గ్రౌండ్ ఉపయోగపడుతుందన్నారు. రానున్న రోజుల్లో ఇక్కడ క్రికెట్తో పాటు రన్నింగ్ ట్రాక్లను నిర్మిస్తామన్నారు. మరికొన్ని రోజుల్లో ఎక్కువ మౌళిక సదుపాయాలు కల్పించి పోలీసులకే కాకుండా పత్రికా విలేకరులు, సామాన్య ప్రజలు ఉపయోగించుకొనేలా తీర్చిదిద్దుతామన్నారు. అప్పటి కలెక్టర్ హరినారాయణన్ ఇప్పటి కలెక్టర్ సగిలి షన్మోహన్ల సహకారంతో ఇది సాధ్యమైందన్నారు. పోలీస్ గ్రౌండ్ నిర్మించడానికి కృషి చేసిన జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ కృతజ్ఞతలు తెలిపి ప్రసంశా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ టీమ్, ఎస్పీ టీమ్లు క్రికెట్ ఆడారు.

నా భర్తను పోలీసులే చంపేశారు

పోలీస్స్టేషన్ ఎదుట బైఠాయించిన మృతుని భార్య , కెవిపురం దళితులు

మృతి చెందిన కుమార్

విజయపురం, జనవరి 20 ప్రభాతవార్త : తన భర్త కుమార్ (46) పోలీసులే చంపేశారంటూ మృతుని భార్య భారతి ఆరోపించారు. శనివారం మండల కేంద్రమైన విజయపురంలో భర్త మృతదేహంతో పోలీస్స్టేషన్ ఎదుట బైఠాయించారు. ఆమె ఫిర్యాదు మేరకు వివరాలిలా వున్నాయి. శుక్రవారం రాత్రి 9.30 గంటలకు తన భర్త కుమార్, తమ్ముడు చంద్రశేఖర్ (28) మలవిసర్జన కోసం వెళ్లారని, ఈ లోగా వారిద్దరిని విజయపురం పోలీసులు విచారిస్తున్నట్టు ఒక వ్యక్తి చెప్పడంతో ఆ ప్రదేశంలోకి వెళ్లి చూడగా అక్కడ తన భర్త ఆచూకీ కనిపించలేదని, వారిని రాత్రి 10.30 గంటల వరకూ వెతికి వదిలేశామని తెలిపారు. శనివారం ఉదయం 11.00 గంటలకు గుంటలో తన భర్త శవమై వున్నాడని, విచారించడానికి తీసుకెళ్లి తన భర్తను పోలీసులు చంపేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని కన్నీరుమున్నీరుగా విలపించారు. తనకు న్యాయం చేయాలని పోలీస్స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

నాటుసారా స్థావరంపై దాడిలో పరారయ్యాడు : పోలీసులు

మండలంలోని కెవిపురం దళితవాడలో గ్రామం నుంచి నాటు సారా తయారీపై ఫిర్యాదు రావడంతో విజయపురం నుంచి ఇద్దరు పోలీసులు శుక్రవారం రాత్రి నాటు సారా స్థావరంపై దాడి చేశారు. నాటుసారా కాస్తున్న వారిలో చంద్రశేఖర్ పట్టుబడడంతో మృతుడు కుమార్ పరారయ్యాడు. కుమార్ పరారి కావడంతో చంద్రశేఖర్ను మాత్రం పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చామని, కుమార్ ఎక్కడకు పారిపోయాడో తెలియదని చెప్పారు. శనివారం ఉదయం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలం చేరుకుని గ్రామస్తుల సమక్షంలో పరిశీలించగా చెరువులో బురదలో తగులుకుని మృతి చెంది వున్నాడని గుర్తించి కేసు దర్యాప్తు చేసి పోస్ట్మార్టం నిమిత్తం నగరి ఏరియా ఆస్పత్రికి తరలించామని తెలిపారు. మృతునిపై గతంలో కూడా నాలుగు కేసులు వున్నాయని, అతని మృతికి పోలీసులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు. పోలీస్స్టేషన్ ఎదుట ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మి, డిఎస్పీ రవికుమార్, సిఐలు శ్రీనివాసంతి, సురేష్, సత్తిబాబు, ఎస్ఐలు శివశంకర్, దస్తగిరి, రమేష్, రాజపుల్లయప్ప పోలీస్సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్స్టేషన్ ఎదుట బైఠాయించిన దళిత మహిళలు

శనీశ్వరునికి విశేషాభిషేకాలు:భక్తుల రద్దీ

శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో భక్తుల రద్దీ పెరుగుతుంది. నాలుగైదు రోజులుగా భక్తుల్లేక వెల వెల లాడిన ఆలయానికి భక్తుల కళ వచ్చింది.ఈ నేపధ్యంలో శనివారం ఆలయంలో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.శనివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కాల సర్పదోష నివారణ పూజలకు భక్తులు క్యూకట్టారు. ఉదయం నుంచి భక్తుల రద్దీతో పాటు రాహుకాల సమయంలో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు.కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతిగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు. శనివారం ఇక్కడ రాహు కాల సమయంలో అభిషేకాలుజరిపించుకోవటానికి హాజరౌతున్నారు.

ఎటు చూసినా భక్తుల రద్దీ . . .

తమిళనాడు, ఎటు కర్నాటకల నుంచి భక్తులు సునామిలా వచ్చారు. శనివారం ఉదయం నుంచి ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. తిరుమలేశుని దర్శనానికి వస్తున్న భక్తులు అక్కడ ఇబ్బందులు ఎదుర్కొనటంతో సమీపంలోని శైవక్షేత్రంలో వెలసిన వాయులింగేశ్వరుని దర్శించుకుంటే మంచిదని భక్తులు కదలి వచ్చారు. భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో ఆలయ సిబ్బంది ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమీక్షిస్తూ అంతరాలయ దర్శనాన్ని రద్దు చేశారు. అంచనాలకు మించిన భక్తులు రావటంతో ఎప్పటికప్పుడు చైర్మెన్ సమీక్షించుకుంటూ ఆలయంలోని తన ఛాంబర్ నుంచే ఆలయం లోపల ఉద్యోగులకు సూచనలిచ్చారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా చుట్టు పక్కల రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలి వచ్చి హర హర మహాదేవుని దర్శించుకున్నారు. జిల్లాలోని పుణ్యక్షేత్రాలుగా తిరుమల, శ్రీకాళహస్తి, కాణిపాకం ప్రసిద్ధి చెందాయి.ఈ ఆలయాలకు దేశ నలుమూలల నుంచే కాకుండి విదేశీ భక్తులూ వస్తున్నా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. శనివారం శివయ్య సన్నిధి భక్తులతో కిటకిట లాడింది. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని దర్శనం కష్టంగా మారుతుంది. దాంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం చేసుకుందామని భక్తులు కదలి వచ్చారు. క్యూలైన్లలో భక్తులకు కనీస సదుపాయాలు లేకుండా ఇబ్బందులు పడే బదులు తిరుమలలో లా సెల్లార్లు ఏర్పాటు చేస్తే బయటే భక్తులకు కనీస సదుపాయాలు అందించే అవకాశం ఉంటుందని భక్తులు సూచిస్తున్నారు. వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా సుదర్శనం కోసం ఆలయ సిబ్బంది సేవలు అభినందనీయం. క్యూలైన్లలోనూ గేట్ల వద్ద సిబ్బంది జవాబుదారి తనంతో పనిచేశారు. వచ్చిన భక్తులు క్యూలైన్లలో నిరీక్షించకుండా వేగంగా దర్శనం చేయించారు.

కేసులను చేధించిన పోలీసులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న అనంతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి

రాబోయే ఎన్నికల్లో నిష్పక్షపాతంగా పనిచేయాలి

అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎస్ అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి

తిరుపతి క్రైం, జనవరి 20, ప్రభాతవార్త

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలని అనంతపురం రేంజ్ డిఐజీ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా పరమేశ్వర రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సావేరి అతిథి గృహం సమావేశ మందిరం నందు జిల్లా పోలీస్ అధికారులతో అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతపురం రేంజ్ డిఐజి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రస్తుతం నడుస్తున్న ఈ మూడు నెలలు అత్యంత క్లిష్టమైన రోజులు అని, మనం అప్రమత్తంగా ఉండకపోతే అందరూ సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తుందని ముఖ్యంగా సమ స్యలు ఎక్కడ నుండి ఉత్పన్నం అవుతున్నాయో తెలుసుకుని సకాలంలో పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ చేయడంలో, కేసులను చేధించడంలో శాంతి భద్రతలను కాపాడుటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహకంగా ప్రశంసాపత్రాలను అందజేసి అనంతపురం రేంజ్ డిఐజి తిరుపతి జిల్లా ఎస్పి అభినందించారు. అదనపు ఎస్పీలు వెంకటరావు పరిపాలన, కులశేఖర్ శాంతిభద్రత, వివిమల కుమారి నేర విభాగం, రాజేంద్రసెబ్, ట్రైనీ ఐపిఎస్ పాటిల్ దేవరాజ్ మనీష్, జిల్లాలోని డిఎస్పిలు,సిఐలు,ఎస్ఐలు,ప్రశంసాపత్రాలుఅందుకున్నసిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలను రద్దు చేసి మరోసారి నిర్వహణకు చర్యలు తీసుకోవాలి

జిల్లాలో ఎర్రచందనం లూటీ - మాజీ మంత్రి అమరనాథరెడ్డి ఫైర్

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త:

వైకాపా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జరిగిన తిరుపతి ఉప ఎన్నికలు, జడ్పీటిసీ, ఎంపిటిసీ, పంచాయతీ ఎన్నికలు అన్నింటినీ రద్దు చేసి మరోసారి నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి ఎలక్షన్ కమీషన్ చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, పలమనేరు నియోజకవర్గ తెలుగుదేశం ఇన్ఛార్జీ అమరనాథరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి అమరనాథరెడ్డి మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో అధికార వైకాపా నాయకులు విపరీత ధోరణితో ప్రభుత్వ యంత్రాంగంను ముందుకు తీసుకెళ్ళి వారితో చేయరాని తప్పిదాలు చేయిస్తున్నారని ధ్వజమెత్తారు. తిరుపతి ఉప ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలకు ఉపక్రమించడంతో పలువురు అధికారులపై సస్పెన్షన్ వేటు పడటంతో వైకాపా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జరిగిన ఎన్నికలు అక్రమాలమయం అని నిరూపితమైందన్నారు. తిరుపతి ఉప ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇక్కడ భారీగా దొంగ ఓట్లు వున్నాయని పదే పదే చెప్పినా ప్రతిపక్ష పార్టీలకు న్యాయం జరుగలేదన్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగి ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొనేలా అధికార యంత్రాంగం వ్యవహరించాలన్నారు. అలాగే వైకాపా ప్రభుత్వ హయాంలో శేషాచలం అడవుల్లోని ఎర్రచందనంను వైకాపా నాయకులు పూర్తిగా లూటీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వైకాపా ప్రభుత్వంలో మండలానికి ఇద్దరు, ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లు తయారై ప్రస్తుతం నియోజకవర్గాల్లో పోటీ చేసే స్థాయికి చేరుకొన్నారని ఆయన ధ్వజమెత్తారు. సమావేశంలో పూతలపట్టు నియోజకవర్గ తెలుగుదేశం ఇన్ఛార్జీ డాక్టర్ మురళీ మోహన్, మాజీ మేయర్ కఠారి హేమలత, తెలుగుదేశం నాయకులు కాజూరు బాలాజీ, సిఆర్ రాజన్, డికె బద్రీనారాయణ, చంద్రప్రకాష్, వెంకిటీల సురేంద్రకుమార్, కార్యాలయ కార్యదర్శి మోహన్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ద్రవిడ వర్సిటీలో వైఎస్ఆర్ విగ్రహం ఏర్పాటుచేయరా

.. వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు టికె జగదీష్

కుప్పం, జనవరి 20 ప్రభాతవార్త

ద్రవిడ వర్సిటీ అభివృద్ధికి సహకారం అందించిన దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఎందుకు ఏర్పాటుచేయడం లేదని వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ కుప్పం నియోజకవర్గ అధ్యక్షుడు టికె జగదీష్ ఓ ప్రకటనలో ప్రశ్నించారు. వర్సిటీలో వైఎస్‌విగ్రహంఏర్పాటుకుమంత్రిపెద్దిరెడ్డిరామచంద్రారెడ్డిరెండు కోట్ల నిధులు మంజూరు చేస్తామని తెలిపారని ఈ నిధుల విషయం ఏమైందో వర్సిటీ అధికారులు తెలపాలన్నారు. ద్రవిడ వర్సిటీలోఉన్నపలుసెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులైన ఎంకామ్, ఎంఎస్‌డబ్ల్యు తదితర కోర్సులను రద్దు చేయాలని అధికారులు చూస్తున్నారని, దీనిపై ప్రశ్నిస్తే ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌ను అడగమని చెప్పడం భావ్యం కాదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులు కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు.

ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలకు 116మంది ఎంపిక

కుప్పంరూరల్, జనవరి 20 ప్రభాతవార్త

స్థానిక ఐఆర్ఎం డిగ్రీ కాలేజ్‌లో శనివారం నిర్వహించిన మెగాజాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. అల్ట్రాస్ట్ టెక్నాలజీస్, అపెక్స్, బ్లూ ఓషన్, ముత్తూట్ గ్రూప్, క్వెస్‌కార్ప్, ఎయిర్‌టెల్, ర్యాండ్ స్టాడ్, ఇన్నోవ్ తదితర ప్రముఖ సంస్థల తరపున ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ బిఎం దయానిధి తెలిపారు. మొత్తం 140మంది నిరుద్యోగులు హాజరు కాగా వారిలో 116మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు నియామకపత్రాలను ఛైర్మన్ అందించి అభినందించారు.

ప్రధాని కౌశల్ వికాస్ యోజన దరఖాస్తులు

శాంతిపురం, జనవరి 20 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకంలో కొత్త కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నగేష్ తెలిపారు. ఎలక్ట్రీషియన్ డొమెస్టిక్ సొల్యూషన్స్, ఫిట్టర్ ఫ్యాబ్రికేషన్స్ కోర్సులకు గాను పదో తరగతి ఉత్తీర్ణులైనవారు,ఐటిఐమధ్యలోఆపేసిన18-42ఏళ్లలోపు వారు దరఖాస్తుచేసుకోవాలన్నారు.వివరాలకు9492629076,9381148704నెంబరునుసంప్రదించాలనికోరార

బిసి సదస్సులు జయప్రదం చేయాలి - మాజీ ఎమ్మెల్సీ గౌనివారి

శాంతిపురం, జనవరి 20 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గంలో జరిగే జయహో బిసి సదస్సులను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద కరపత్రాలు ఆవిష్కరించి ప్రసంగించారు. వైకాపా పాలనలో బిసిలకు ఒరిగింది శూన్యమన్నారు. ఈనెల 24న శాంతిపురంలో బిసి సభ జరుగుతుందన్నారు. బిసిలను చైతన్యపరచేందుకే ఈసభలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో నేతలు విశ్వనాథనాయుడు, జనార్థనరెడ్డి, ఉదయ్‌కుమార్, మణి, నాగరాజు, రమేష్, భాస్కర్, కేశవులు, శివ, చంద్ర, గోపాల్, గోవిందరాజులు, శేఖర్, గణేష్ పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని పెంచడమే ఆడుదాం ఆంధ్రా లక్ష్యం

గుడిపాల, జనవరి 20 ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ యువకుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు శ్రీకారంచుట్టారనివెంగమాంబపురం సర్పంచ్ నవీన్‌కుమార్ అన్నారు. మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా క్రికెట్ పోటీల్లో శనివారం ఎఎల్‌పురం, నంగమంగళం జట్లు తలపడగా ఎఎల్‌పురం జట్టు విజయం సాధించింది. పోటీల్లో పాల్గొన్న ఇరు జట్ల సభ్యులను సర్పంచ్ నవీన్‌కుమార్ అభినందించి మాట్లాడుతూ క్రీడల్లో ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.సచివాలయక్రీడాకారులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ నిర్వహణ ఎలా!

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త: వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంను పక్కన పెట్టి కల గణన చేయమని సచివాలయ మహిళా ఆరోగ్య కార్యకర్తలను పురమాయిస్తే ఎలాగని జిల్లా ఎపి పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. పండుగలు, రాస్తారోకోలు, బండ్‌లు తదితరాలు వున్న సమయంలో సైతం క్రమం తప్పకుండా క్షేత్ర స్థాయిలో వైద్యఆరోగ్య సిబ్బంది వ్యాధి నిరోధక టీకాలు అందించడమే ముఖ్య విధిగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. అలాంటి వారిపై హుకుం జారీ చేసి కుల గణన చేయాలని చెప్పడం శోచనీయమన్నారు. ఉన్నత అధికారులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వారి విధులు నిర్వహించుకొనేలా చూడాలన్నారు. లేని పక్షంలో ఎపి పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

రానున్నది చంద్రన్నపాలనే... : చల్లాబాబు

చౌడేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో రానున్నది నారా చంద్రబాబునాయుడు సారధ్యంలోని తేదేపా ప్రభుత్వమని నియోజకవర్గ తేదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి(బాబు)అన్నారు. మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) ఆధ్వర్యంలో దుర్గసముద్రం పంచాయతీ గ్రామాల్లో " బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ "కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయాన్నే దాదేపల్లిలోని దర్గాలో విశేష ప్రార్థనలు చేసి నంతరం ఇంటింటికీ తిరుగుతూ తేదేపా చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. భావితరాల భవి ష్యత్తుబాగుపడాలంటే రాబోయే ఎన్నికల్లో తేదేపాకు మద్ధతు పలకాలన్నారు. బుటకపల్లి, దుర్గస ముద్రం, కేతనపల్లి,బండమీదపల్లి,గాండ్లపల్లిల్లోచల్లాబాబుపర్యటిస్తూతేదేపానుబలోపేతంచేయాలని పిలుపునిచ్చా రు. నియోజకవర్గ జనసేన బాధ్యుడు చిన్నరాయల్, పురుషోత్తమ్, లక్ష్మీపతిరాజు, తేదే పా మండల ఉపా ధ్యక్షుడు ఆవుల రామచంద్రయ్య, పార్లమెంట్ నియోజకవర్గాల అధికార ప్రతినిధి వెంకట్ర మణ, ప్రచార కార్యదర్శిమునివెంకటప్ప,మైనార్టీ అధ్యక్షుడు ఎస్ఎమ్‌డిగనీ, తెలుగుయువత పవన్, బోయకొండ సుబ్బు, పరికిదొనసుబ్రమణ్యం,హరి, ప్రభాకర్, ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ డివిజన్ ఉపాధ్యక్షుడుగా రమేష్‌బాబు

చౌడేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త

ఎపి వైఎస్సార్ ఉపాధ్యాయ అసోషియేషన్ పలమనేరు డివిజన్ ఉపాధ్యక్షుడుగా చౌడేపల్లికి చెందిన విజలాపురం రమేష్‌బాబు ఎన్నికయ్యారు. డివిజనల్ స్థాయిలో జరిగిన సమావేశంలో నిర్వహించిన ఏకగ్రీవ ఎన్నికల్లో తనను ఎన్నుకొన్నట్లు రమేష్‌బాబు తెలిపారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా రమేష్‌బాబు తెలిపారు.

అధికారులు లేక.. అసలైన ప్రజాప్రతినిధులు రాలేక

- నామమాత్రంగా ముగిసిన మండల సమావేశం !!

కుప్పం, జనవరి 20 ప్రభాతవార్త

ప్రతి మూడు నెలలకు ఓ సారి మండలంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారంకు చర్యలు తీసుకునేం దుకు వేదిక అయిన మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా ముగించారు. శనివారం ఎంపిపి అశ్విని మురుగేష్ అధ్యక్షతన కుప్పం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎన్నికల హడావుడి కారణంగా పలు శాఖల అధికారులు సమావేశంకు హాజరు కాలేదు. మరో పక్క ఎంపికైన ప్రజాప్రతినిధుల స్థానంలో వారి భర్తలు, బంధువులు హాజరయ్యారు. దీంతో హాజరైన కొంతమంది అధికారులు, ప్రజాప్రతినిధుల బంధువులతోనే సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా భూముల రీసర్వే అంశంగా రైతులు తమ ఇళ్ల వద్దకు వచ్చి తమ గోడు చెబుతున్నారని సర్పంచులు వాపోయారు. రీసర్వేలో పలుచోట్ల ఉన్న భూమికంటే తక్కువగా చూపడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. మారా ్వడలో ప్రభుత్వస్కూల్ దగ్గర కాలువలు ఉండడంతో పరిస్థితి దారుణంగా మారిందని సర్పంచ్ రోహిత్ రవి పేర్కొన్నారు. మండలంలో జిజిఎంపిలో 144 పనులకు గాను 6.39కోట్లు మంజూరయ్యాయని ఎఇ తెలిపారు. విద్యాశాఖ తరపున కేశవులు మాట్లాడుతూ మండలంలో తొలి విడతలో నాడు -నేడు పథకంలో భాగంగా 43స్కూళ్లకు 11.78కోట్లు, రెండో విడతలో 90 స్కూళ్లకు 34.54కోట్లు మంజూరయ్యాయన్నారు. మండలంలో ఎని మిదో తరగతి విద్యార్థులకు 1490 ట్యాబ్‌లు రాగా పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా బిడి చేన్లు గ్రామంలో నాడు - నేడు పనులు చేపట్టకపోవడంతో తాను నిధులు తినేశానని గ్రామస్తులు చెబుతు న్నా రని సర్పంచ్ రాజేంద్ర వాపోయారు.ఎఇ అమృతపల్లి మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు ఇ- పంట నమో దు చేసుకునేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర వన్నియకులక్షత్రియ కా ర్పోరేషన్‌ఛైర్మన్‌వనితశ్రీను,ఎంపిడిఒఖాదర్‌బాషా,కోఆప్షన్ అతహర్, వైస్ఎంపిపి షౌకత్ అలీ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ భరత్‌చే ఆలయంకు యాభైవేల విరాళం

కుప్పం, జనవరి 20 ప్రభాతవార్త

గుడుపల్లె మండలం కప్పలనత్తం గ్రామంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంకు చిత్తూరు ఎమ్మెల్సీ,జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ యాభైవేల విరాళ ంను అందించారు. శనివారం ఆలయ కుంబాభిషేకంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా సాయం అందించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయనకు వేదపండితులు ఆశీర్వచనం చేసి ప్రసాదాలు అందించారు. అనంతరం శివరాంపురంలో వైకాపా కార్యకర్త కన్నప్ప, ఎస్.గొల్లపల్లి గ్రామంలో స్వాతి కుటుంబాలకు పదివేల వంతున ఆర్థికసాయం అందించారు.

సొన్నేగానిపల్లిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

శాంతిపురం, జనవరి 20 ప్రభాతవార్తమండలంలోని సొన్నేగానిపల్లిలో శనివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర సభను నిర్వహించారు. అధికారులు కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈసందర్భంగా పరమహంస యోగానంద విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఎంపిడిఒ హేమమాలిని, ఉపాధ్యాయులు నళిని, ఉదయరాణి, శ్వేత, షబ్రిన్ పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

మహిళలను షావుకారులను చేయడమే జగన్ లక్ష్యంఃపెద్దిరెడ్డి

సదుం,జనవరి20ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలోని మహిళలను షావుకారులను చేయడనమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని జడ్పీ మాజీ ఉపాధ్య క్షుడు పెద్దిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిదిలోని బూరగమంద,జోగివారిపల్లె,చెరకువారిపల్లె, నడిగడ్డ గ్రామ సచివాలయాల వద్ద మహిళలతో ఆసరా సమా వేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని ప్రసంగించారు. వైసీపీ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. డ్వాక్రా మహిళలు ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో మద్దతు ఇవ్వాలన్నారు. ఎంపీపీ ఎల్లప్ప,జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి, మండల ఉపాధ్య క్షులు అమరావతి పుట్రాజు, ఏపీఎం హరిప్రసాద్, సింగిల్ విండోఅధ్యక్షుడు తిమ్మారెడ్డి,సోమల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు శివారెడ్డి, బోయకొండ ఆలయ కమిటీ సభ్యుడు భాస్కరరెడ్డి, మంత్రి వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి, మండల జేసీస్ కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్,సర్పంచిలు అనితాకుమారి, ఐశ్వర్య,నారాయణరెడ్డి,సీసీలు,వైకాపా నాయకులు, వాలంటీర్లు,గృహసారథులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

24నుంచి ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి పోటీలు

- డిఎస్‌డిఓ బాలాజీ

చిత్తూరురూరల్, జనవరి 20 ప్రభాతవార్త:

29వ తేది వరకు ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 26వ తేదినుంచి కు వార్డు, గ్రామస్థాయిలో. మండలస్థాయిలో జనవరి 10 నుంచి 20వ తేదివరకు నిర్వహించామన్నారు. అలాగే నియోజకవర్గ స్థాయి పోటీలు 24నుంచి 29వ తేది వరకు నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గ స్థాయి పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో 31వ తేది నుంచి ఫిబ్రవరి 3వ తేది వరకు నిర్వహిస్తామని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులు ఫిబ్రవరి 6వ తేది నుంచి 10వ తేదివరకు విశాఖపట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని బాలాజీ తెలిపారు.

నారాయణస్వామికే ఎమ్మెల్యే సీటు కేటాయించాలి

చిత్తూరురూరల్, జనవరి 20 ప్రభాతవార్త:

గంగాధరనెల్లూరు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి కృషి చేసిన నారాయణస్వామికి గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే సీటు కేటాయించాలనీ, లేని పక్షంలో పార్టీలోనే వుంటూ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు, సర్పంచులు, కార్యకర్తలు మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని నియోజకవర్గ వైకాపా మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడుతూ వైకాపా అధిష్టానం నాలుగో జాబితాలో డిప్యూటీ సిఎం నారాయణస్వామిని చిత్తూరుజిల్లా ఇన్‌ఛార్జీగా కేటాయించి, మా నియోజకవర్గానికి చిత్తూరు అభ్యర్థిగా ప్రకటించడం తీవ్ర నిరాశకు గురయ్యామన్నారు. మాకు నారాయణస్వామినే ఎమ్మెల్యేగా, రెడ్డెప్పను ఎంపిగా పేర్లను ప్రకటించాలనీ ఇద్దరినీ భారీ మెజార్టీతో గెలిపించి సిఎం జగన్‌కు బహుమతిగా ఇస్తామని ధీమా వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో పెనుమూరు మండల ఎఎంసి చైర్మెన్ కమలాకరరెడ్డి, పెనుమూరు మండల అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి క్రిష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు దూది మోహన్, యూత్ ప్రెసిడెంట్ నవీన్‌కుమార్‌రెడ్డి, సర్పంచులు దుర్గాప్రసాద్‌రెడ్డి. నవీన్‌కుమార్‌రెడ్డి, మురళీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎమ్ఎమ్ఎస్ 9మంది విద్యార్థులు ఎంపిక

చౌడేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త

ఆర్థికంగా వెనుకబడి ప్రతిభగల విద్యార్థులను ఆదుకొనేం దుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్‌కమ్ మెరిట్ స్కాల ర్‌షిప్(ఎన్ఎమ్ఎమ్ఎస్) పథకాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్షల్లో మండలం నుంచి 9మంది విద్యార్థులు ప్రతిభ కనబరచి ఎంపికయ్యారు. చౌడేపల్లి ఉన్నతపాఠశాల నుంచి జి.రూపశ్రీ, వి.నందినీభాయి, బి.లౌలీ, పి.నాగలక్ష్మి, పుదిపట్ల నుంచి పి.మధురిమ, బి.నందిని, జి.లాస్యారెడ్డి, ఎస్.జాహ్నవి, చారాల నుంచి కె.యువతేజలు ఎంపికయ్యారు. వీరికి సంవత్సరానికి రూ. 12వేల చొప్పున 4యేళ్ళపాటు ఉపకార వేతనం అందనుంది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

వరి పైరుకు యూరియా ఎక్కువ వాడితే అనర్థమే

ఏడిఏ భాస్కరయ్య

బాలాయపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

రైతులు వరి పైరుకు యూరియా ఎక్కువ వాడితే అనర్థమే నని తిరుపతి జిల్లా వ్యవసాయ వనరులు కేంద్రం ఏడిఏ భా స్కరయ్య తెలిపారు. వెంగమాంబపురంలో ఆత్మ పథకం పై రైతులుకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వరి పంటకు మోతాదుకు మించిన యూరియా, రసాయనిక ఎరువులు వాడకంతో పలు అనర్థాలు, చీడపీడలు వ్యాప్తి చెందుతాయి అన్నారు. సేంద్రియ ఎరువులు వాడకంతో భూసారం పెరుగు ఉందని వ్యవసాయ అధికారి వేణుగోపాల రావు తెలిపారు. చీడ పీడల నివారణకు వాడవల్సిన మందులను రైతులకువివరించారు.ఈ కార్యక్రమంలో ఏఒ శిరీష, సర్పంచ్ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి సిబ్బంది రాస్తారోకో

వెంకటగిరి, జనవరి 20, ప్రభాతవార్త

అంగన్‌వాడి సిబ్బంది బంగారుపేట వద్ద రాస్తారోకో నిర్వహిస్తుండగా శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంగన్‌వాడి సిబ్బంది రాస్తారోకో చేసినందు వల్ల వాహనాలు రాకపోకలు స్తంభించా యి. దీంతో ఎస్ఐ నరసింహారావు, సిబ్బంది అంగన్‌వాడి వారి ఆందోళన భగ్నం చేశారు. అందర్ని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి మరల పంపి వేశారు. 39 రోజులు నుండి అంగన్‌వాడి సిబ్బంది సమ్మె చేస్తా ఉంటే ప్రభుత్వం పట్టించుకోవడం దారుణమని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి వెంగయ్య మండిపడ్డారు. అంగన్‌వాడి సిబ్బంది సామరస్యమైన కోరికలను కూడా ప్రభుత్వం పరిష్కరించకపోవడం దారుణం అన్నారు. అంగన్వాడిలు తలుచుకుంటే ప్రభుత్వాన్ని మార్చే సత్తా ఉందని తెలిపారు. వెంటనే డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

కులగణన వేగవంతం చేయండి : ఎంపిడిఓ

చిట్టమూరు, జనవరి 20 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కులగణనలో భాగంగా చిట్టమూరు మండలంలో కుల గణన సర్వే శనివారం వరకు 83 శాతం సాధించినట్లు ఎంపిడిఒ షాలెట్ తెలిపారు. ఆదివారం సెలవు దినమైనప్పటికీ సంబంధిత సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల సమన్వయంతో మరింత ముందుకు వెళ్లాలని ఆమె తెలియజేశారు. కులగణన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న సేవభ్యంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ఎవరు కూడా సెల్‌ఫోన్లు స్విచాఫ్ చేయకూడదని ఎంపిడిఒ ఈ సందర్భంగా సూచించారు. ఇఒపిఆర్‌డి మనోహర్‌గౌడ్ సైతం కులగణన పర్యవేక్షిస్తూ పంచాయతీ కార్యదర్శులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు జారీ చేస్తుండటంతో చిట్టమూరు మండలంలోని ఆయా సచివాలయాల పరిధిలో కులగణన వేగవంతంగా సాగుతోంది.

సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలి

- జడ్పీటీసీ సభ్యులు గుంటమడుగు రవీంద్రరాజు

ఓజిలి, జనవరి 20 ప్రభాతవార్త

ఓజిలి మండల ప్రజలు, నియోజకవర్గ నలుమూలల నుంచి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, ప్రజలు తరలి వచ్చి సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్రరాజు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పాలనకు మద్దతుగా ఓజిలి మండల ప్రజలు, నియోజకవర్గ పరిధిలోని ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. నాయుడుపేటలో ఈ నెల 21న ఆదివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బస్సు యాత్రను పార్టీ శ్రేణులంతా ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వెంకటగిరిలో చంద్రబాబు సభ విజయవంతం

నాయుడుపేట, జనవరి 20 ప్రభాతవార్త

వెంకటగిరిలో జరిగిన రా కదలి రా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలకు సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ధన్యవాదా లు తెలిపారు. నాయుడుపేట పట్టణంలోని ఆయన నివాసంలో పార్టీ నాయకులతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంకటగిరిలో నిర్వహించిన రా కదలి రా కార్యక్రమం విజయవంతమైందని చెప్పారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో దళి తుల పట్ల మునలి కన్నీరు కారుస్తున్నారని అన్నా రు. విజయవాడలో జరిగిన అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవంలో పేదలకు, ధనికులకు మధ్య జరుగుతున్న సమరమని చెబుతున్నారని, అయితే

వెంకటగిరిలో చంద్రబాబు సభ విజయవంతం

4 లక్షల కోట్లకు అధిపతి అయిన సీఎం జగన్‌మో హన్‌రెడ్డి ఏవిధంగా పేదవాడవుతారో చెప్పా లన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించారా అని ప్రశ్నించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణం లో దళితులను మళ్లీ మోసం చేసేందుకే అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారే తప్ప దళితులకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అంగన్‌వాడీల ర్యాలీ

కోట, జనవరి 20 ప్రభాతవార్త

కోట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కోట, వాకా డు, చిట్టమూరు మండలాల అంగన్‌వాడీ కార్యకర్త లు చేపట్టిన సమ్మె 41వ రోజుకు చేరుకుంది. స్థాని క ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుంచి కోట క్రాస్ రోడ్డు వరకు అంగన్‌వాడీ కార్య కర్తలు ర్యాలీ నిర్వహించారు.వారుమాట్లాడుతూపాదయాత్ర సమ యంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ లను నమ్మి ఎన్నికల్లో గెలిపించి పెద్దతప్పు చేశా మనిఅన్నారు.తమనుఉద్యోగాల్లోంచి తొలగించేం దుకుపలురకాలనోటీసులుఅందజేస్తున్నారని, భయ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రానున్న ఎన్నిక ల్లోతగిన విధంగా బుద్ధి చెబుతామని అన్నారు.

ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు

కోట, జనవరి 20 ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్రమోడీ తొమ్మిదేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నారని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు చెప్పారు. శనివారం కోట మండలం వెంకన్నపాలెం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే ఏపీలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన ఫొటోలను పెట్టుకొని ఆ పథకాలను రాష్ట్రప్రభుత్వ పథకాలుగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టారని, దీంతో దేశ వ్యాప్తంగా 26 కోట్లకు పైగా ఆయుష్మాన్ కార్డులు జారీ చేయడం కూడా పూర్తయిందన్నారు. పేదలకు, అట్టడుగు వర్గాలకు చేయూతనివ్వడం, రైతు సంక్షేమానికి భరోసా, నారీశక్తికి నూతనోత్తేజం, మధ్యతరగతి ప్రజలకు జీవనం సరళతరం, సులభతర వాణిజ్యం, ముద్ర తదితర పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. 17 రకాల సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ ఎంపిడిఒ భవాని, కార్యదర్శి అల్లాబక్షు, సర్పంచ్ మధుయాదవ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

కులగణనకు సాంకేతిక అడ్డంకులు

కోట, జనవరి 20 ప్రభాతవార్త

ప్రభుత్వం చేపట్టిన కులగణనకు సాంకేతిక అడ్డంకులు ఏర్పడ్డాయి. కోట మండలం ఊనుగుంటపాలెం గ్రామంలో శనివారం నిర్వహిస్తున్న కులగణన సర్వే

తిరుపతి డివిజన్

పీర్ల చావిడి వీధిలో శ్రీరాముని అక్షింతలు

శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని పీర్లచావిడి వీధిలో అయోధ్య శ్రీరామమందిరం నుంచి వచ్చిన పవిత్రమైన అక్షింతలును ఇంటింటికి అ ందించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో అయోధ్య నుంచి వచ్చిన ఆక్షింతలను ఇంటింటికి అందజేసారు.ఈ కార్యక్రమాల్లో స్వర్ణమూర్తి, అంజూరు బాలసుబ్రమణ్యం, చిలకా రంగయ్య, అంజూరు వెంకటేష్ బాబు, పర్వతాల సత్యం, సంజాకుల మునీశ్వరయ్య, శ్రీనివాసులు శెట్టి, బత్తెయ్య, పర్వతాల యుగంధర్, సుబ్రహ్మణ్యం రెడ్డి, రాఘవరెడ్డి, అయ్యప్ప, వెంకటేశ్వర్లు, గరికపాటి రమేష్,బాలాగౌడ్, సుధీర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల రాస్తారోకో విజయవంతం

తొట్టంబేడు, జనవరి 20 ప్రభాతవార్త

అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు సంఘీభావంగా శనివారం కార్మిక సంఘాలు చేపట్టిన రాస్తారోకో జయప్రదమైంది. స్థానిక ఎపీసీడ్స్ కూడలి వద్ద సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు కార్మిక సంఘాల నాయకులతో పాటు అంగన్‌వాడీ నాయకులు రాస్తారోకో, మానవహారం నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరిపుల్లయ్య మాట్లాడుతూ ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి వైఎస్.మణి ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు హరికృష్ణలు సంయుక్తంగా మాట్లాడుతూ 40రోజులుగా తమ న్యాయపరమైన డిమాండ్లు సాధనకోసం అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. సచివాలయ ఉద్యోగుల దగ్గర అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు పగులగొట్టడం, జిల్లా కలెక్టర్ల ద్వారా బెదిరింపు నోటీసులు ఇవ్వడం, సిడిపిఓలు సూపర్‌వైజర్లు ద్వారా సంజాయిషీ నోటీసులు ఇప్పించడం, ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని కేంద్ర కార్మిక సంఘాలుగా తీవ్రంగా వ్యతిరేకిస్తు గతంలో జైల్ బరో కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. అయినా ప్రభుత్వంలో కదలిక రాకపోవడంతో నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో రాస్తారోకో నిర్వహించినట్లు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్ర బంద్‌కు పిలుపునివ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. సిఐటియు నాయకులు పెనగడం గురవయ్య, గంధంమణి, రేవతి, సౌజన్య, రాజా, ఎఐటియుసి నాయకులు రామిశెట్టి వెంకయ్య గోపి, మురళీ, శివ, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

బోనుపల్లి పంచాయతీలో అభివృద్ధి శూన్యం

.తొట్టంబేడు, జనవరి 20 ప్రభాతవార్త

బోనుపల్లి గ్రామంలో ఒక్క వీధిలైట్లు కూడా ఐదు సంవత్సరాల్లో వేయలేదని, డ్రైనేజీ కాలువలు లేవని ఎలాంటి అభివృద్ధి జరగలేదని, చదువుకున్న యువత ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని జనసేన ఇన్‌ఛార్జి వినుత కోట హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఏపి నీడ్స్ పవన్‌కళ్యాణ్ కార్యక్రమంలో భాగంగా 39వ రోజు నియోజకవర్గంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వినుత కోట మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జాడలేదని ఇది అందరికీ తెలిసిన నగ్నసత్యం అన్నారు. త్వరలోనే వైకాపా ప్రభుత్వానికి చరమగీతం పాడుతారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పేటచంద్రశేఖర్, ఐటి కోఆర్డినేటర్ కావలిశివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు ఎస్‌ఐకు ప్రశంసాపత్రం

తొట్టంబేడు, జనవరి 20 ప్రభాతవార్త

తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్రకు శనివారం తిరుపతిలోని పద్మావతి యూనివర్సిటీలో జరిగిన పోలీసు అధికారుల సమీక్షా సమావేశంలో అనంతపురం రేంజి డిఐజి ఎఎన్.అమ్మిరెడ్డి ప్రశంసాపత్రం అందించి అభినందించారు. వివరాలిలా ఉన్నాయి. గత ఏడాది నవంబర్ 29న మిచెంగ్ తుఫాను ప్రభావంతో మండలంను అతలాకుతలం చేసిన విషయం విదితమే. ఈనేపథ్యంలో వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. మండలంలో కారాకొల్లు వద్ద ఉన్న గుండ్లమడుగు వాగు దాటేందుకు గ్రామానికి చెందిన చిన్నబత్తెయ్య(52), భార్య నాగరత్నమ్మ(42)లు తిరువన్నామలై నుంచి గ్రామానికి వెళ్ళేందుకు వాగులో వెళ్తుండగా ఒక్కసారిగా వరద ఉధృతి పెరగడంతో వారు నీటిలో కొట్టుకుని పక్కనే ఉన్న విద్యుత్‌స్తంభాన్ని పట్టుకుని సాయం కోసం కేకలు వేయడంతో గమనించిన స్థానికులు వెంటనే తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్రకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి ఇద్దరు అక్కడకు చేరుకుని చిమ్మచీకట్లో విద్యుత్ స్తంభాన్ని పట్టుకుని సాయంకోసం ఎదురుచూస్తున్న వారిని తాళ్ళసాయంతో బయటకు తీసుకువచ్చి వారి ప్రాణాలను రక్షించారు. దీంతో శనివారం తిరుపతిలో జరిగిన పోలీసుల సమీక్ష సమావేశంలో అనంతపురం రేంజి డిఐజి ఎఎన్.అమ్మిరెడ్డి ఎస్ఐ సాహసాన్ని అభినందించి ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా పలువురు ఎస్ఐను అభినందించారు.

వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి..రిషితారెడ్డి

శ్రీకాళహస్తి, జనవరి 20 ప్రభాతవార్త

అన్నపూర్ణగా ఖ్యాతిగడించిన రాష్ట్ర కీర్తికి మాయని మచ్చగా తయారైన వైసిపి మూకల ఆరాచక చర్యలతో రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా జగన్‌రెడ్డి పాలనకు సమాధికట్టడానికి రాష్ట్రంలోని మహిళలు కంకరణబద్దులు కావాలని , నియోజకవర్గంలో అభివృద్ధి కొరవడిందని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జలరిషితారెడ్డి, బొజ్జలబృందమ్మలు పిలుపునిచ్చారు. శనివారం ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 31వ వార్డుల్లో పట్టణ అధ్యక్షులు విజయకుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జి కంటా రమేష్, యూనిట్ ఇన్‌ఛార్జిలు కెవి.ప్రతాప్, మాజీ కౌన్సిలర్ ప్రసాద్‌నాయుడు, సత్రవాడ ప్రవీణ్, మునికృష్ణ ఆచారి, విజయకుమార్‌నాయుడు, విష్ణువర్ధన్‌రెడ్డి, బాబురెడ్డి, మల్లీశ్వరి, శ్రీనివాసులురెడ్డి, జయప్రకాష్, వెంకటరత్నంనాయుడు, నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటా మీ బొజ్జల కార్యక్రమం నిర్వహించారు. తెదేపా పార్టీ రాబోవు ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేపట్టిన తర్వాత అర్హులైన వారికి అందించబోయే విశిష్ట పథకాలను వివరించారు. ఈసందర్భంగా బొజ్జలరిషితారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో ప్రతి ఒక్క ఆంధ్రుడు సమిష్టిగా పోరాడి వైఎస్‌జగన్‌రెడ్డి దుష్టపాలనను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలన్నారు. రాష్ట్రంలో గల మహిళా మణులకు అన్ని రంగాల్లో పురుషులకు సమానంగా అవకాశాలు కల్పించి వారి ఉన్నతికి బాటలు వేశారని రిషితారెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంటా రమేష్, డా.ఉమేష్‌రావు, ఎంఎస్.రెడ్డి, రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు ఎక్స్‌లెంట్ పోలీసు అవార్డు

శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో విశేష సేవలందించి ప్రస్తుతం ఏర్పేడు పోలీసు స్టేషన్లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న దామోదరం మండలంలోని పాపానాయుడుపేటలో ఓ నగల దుకాణం చోరికి సంబంధించి దొంగలను పట్టుకోవటంలో తమ ప్రతిభా పాటవాలను చూపిన కానిస్టేబుల్ దామోదరానికి ప్రభుత్వం ఎక్స్‌లెంట్ పోలీసు అవార్డును అందించారు.ఈ మేరకు తిరుపతిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమాల్లో డిఐజి అమ్మిరెడ్డి, ఎస్‌పి పరమేశ్వరరెడ్డిలు అవార్డును అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. పాపానాయుడుపేటలోని ఎస్ ఎస్ జ్యూవలరిలో డిసెంబర్ 30 రాత్రి సుమారు 2కిలోల బంగారు నగలను దోచుకెళ్ళారు. సమాచారం అందిన వెంటనే ఏర్పేడు పోలీసులు రంగ ప్రవేశం చేసారు. దాము సారధ్యంలో కానిస్టేబుల్స్ సిఐ శ్రీహరి ప్రణాళిక ప్రకారం రంగంలో దిగారు. రికవరీల్లో మంచి అనుభవం ఉన్న దామోదరం మొదట విశ్వ(22)ను అదుపులో తీసుకున్నారు. విచారించగా రేణిగుంట చైతన్యపురానికి చెందిన రాజేష్, ఆనంద్‌లను అదుపులో తీసుకొని కేసును కొలిక్కి తెచ్చారు.దామోదరం సేవలను గుర్తించిన పోలీసు ఉన్నతాధికారులు ప్రశంసాపత్రాలతో పాటు రివార్డునుఅ ందించి సత్కరించారు. ఆయనను శ్రీకాళహస్తి డివిజన్‌లోని పోలీసులు దామోదరాన్ని అభినందించారు.

అంగన్‌వాడీ వర్కర్లకు కార్మిక సంఘాల మద్దతు

రేణిగుంట, జనవరి 20 ప్రభాతవార్త:

రేణిగుంట పాత తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మె శనివారం 40 రోజులకు చేరుకుంది. నిరసనలో భాగంగా కార్మిక సంఘాల మద్దతుతో అంగన్‌వాడీ వర్కర్లు స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి హరినాథ్, ఏఐటీయూసీ నాయకులు కార్తీక్, మురళి, మోహన్‌రెడ్డి, ప్రభు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తులసిరాజన్, సీఐటీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు నరసింహారెడ్డి, హరినాథ్, నంది పాలిమర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రామిరెడ్డి,నాథముని, శివానందం, సత్యశ్రీ, ఆవాజ్ సంఘం నాయకులు దిలీప్ బాషా, కేవీపీఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు శ్యామ్, సెల్వరాజ్, ఏపీ అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ధనమ్మ, భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ లీడర్లు విజయలక్ష్మి, అంభికా, పార్వతి, లక్ష్మి, ప్రభావతి, పాండు రంగమ్మ, శాంత, గీత, లక్ష్మమ్మ, నిర్మల, పుష్పలత, సుజాత, లావణ్య, ఉష, సుమ, రాధమ్మ, విజయ, భారతి, తదితరులు పాల్గొన్నారు.

కనికరం లేని ప్రభుత్వం .. కళ్ళుండి పట్టని ముఖ్యమంత్రి

40 రోజులు 6000 మంది అంగన్‌వాడీ మహిళల దీక్షలు, ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీరాములు

చంద్రగిరి, జనవరి 20 ప్రభాతవార్త:

అంగన్‌వాడీల సమస్యలపై 40 రోజులుగా పోరాటం చేస్తున్నా ఈ ప్రభుత్వానికి కనికరం లేకపోయిందని ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీరాములు ధ్వజమెత్తారు. అంగన్‌వాడీలు చేపట్టిన నిరసన దీక్షలు శనివారం 40వ రోజుకు చేరుకువడంతో అంగన్‌వాడీలు ర్యాలీ నిర్వహించి, టవర్‌క్లాక్ వద్ద మానవహారం నిర్మించి తమ డిమాండ్ల పరిష్కారానికి నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గల 6 వేల మంది అంగన్‌వాడీలు 40 రోజులుగా పోరాటం చేస్తున్నప్పటికీ ఈ ముఖ్యమంత్రికి చీమకుట్టినట్లైనలేదని వాపోయారు. చంద్రగిరిలో 200 మంది 40 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ కళ్ళుండి చూడలేని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అంటూ దుయ్యబట్టారు. తమ డిమాండ్లు పరిష్కరించని ముఖ్యమంత్రికి తగిన గుణపాఠం చెబుతామని ముక్తకంఠంతో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు లక్ష్మి, ఏఐటియుసి నాగరాజమ్మ, కె.వై.రాజా, శివ, బి.ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి చెవిరెడ్డి సేవలు

మా అన్నయ్యను ఆధరించండి..! , వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

చంద్రగిరి, జనవరి 20 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విశిష్ట సేవలందించారనీ వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. స్థానిక అక్కగార్ల కాలనీ, వికలాంగుల కాలనీ, బీడీ కాలనీ, జోగుల కాలనీలలో శనివారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి మరినిక్ష మెరుగైన సేవలందించడానికి చెవిరెడ్డి క ఉటుంబ సిద్ధంగా వున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తుడా చైర్మన్, చంద్రగిరి ఎంఎల్ఏ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తండ్రి అడుగుజాడల్లో నడస్తూ ప్రజలకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. 2024 ఎన్నికలలో మా అన్నయ్యను ఆధరించి ఎంఎల్ఏగా విజయం చేకూర్చాలని కోరారు. గడచిన 5 ఏళ్ళ కాలంలో ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూనే చెవిరెడ్డి ప్రజలను ఆధరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, జడ్పీటిసి చిల్లకూరి యుగంధర్ రెడ్డి, వైసిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు చేగు ప్రశాంత్ గుప్తా, ఎంపిటిసిలు మాదవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ చేగు గోవర్ధన్ వైసి గుప్తా, ఉప సర్పంచ్ నగిరి చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మస్తాన్, రాయలపురం సర్పంచ్ వెంకటయ్య, ముద్దికుప్పం రామమూర్తి, కొత్తపాటి కోటి రెడ్డి, నవనీతమ్మ,హరి,శివఅంజిరెడ్డి, కొత్తపాటి మదనమోహన్ రెడ్డి, విశ్వనాధ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యండి పుత్తూరులో కులగణన పక్రియ

ఏర్పేడు, జనవరి20, ప్రభాతవార్త;

మండలంలోని యండి పుత్తూరు గ్రామంలో సచివాలయ సిబ్బంది వాలంటీర్లు కుల గణన పక్రియను శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచి మోహనప్రియ పరిశీలించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరికి సమన్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కులగణన పక్రియను చేపట్టారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

నవజీవన్ ఆశ్రమ పిల్లలకు దుస్తులు పంపిణీ

ప్రముఖ డా. కృష్ణారెడ్డి

తిరుచానూరు, జనవరి 20, ప్రభాతవార్త

తిరుపతి గ్రామీణ మండలం తిరుచానూరులోని నవజీవన్ ఉచిత అంధుల, వృద్ధుల ఆశ్రమంలో ప్రముఖ డాక్టర్స్ విద్యార్థులకు దుస్తులను సంక్రాంతి కానుకగా అందించారు. నవజీవన్ చైర్మన్ ఆచార్య శ్రీధర్ సమాచారం మేరకు తిరుపతి రెడ్డి రెడ్డి కాలనీకి చెంది ప్రముఖ డా. కృష్ణారెడ్డి తమ తల్లిదండ్రులు కొండారెడ్డి, లక్ష్మమ్మ జ్ఞాపకార్థం శనివారం నవజీవన్ ఆశ్రమంలోని 20 మంది పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా డా. కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను ఆయన దీవించి కృతజ్ఞతలు తెలిపారు.

సామాను జన్మదిన వేడుకలు: అన్నదానాలు

శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త

సామాజిక సేవా కార్యక్రమాలు క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న సామాను శ్రీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానుల మధ్య అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. శ్రీధర్‌రెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో అభిమానులు బాణసంచా కాలుస్తూ వేడుకలు జరుపుకున్నారు.భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. శ్రీకాళహస్తి, సూళూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలోని గ్రామాల నుంచి యూత్ అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తాను సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ముఖ్యంగా క్రీడల సందర్భంగా క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు.పలువురు ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటింటికి ఆయోధ్యరాముని అక్షింతలు: ఆహ్వాన పత్రికలు

శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పట్టణంలోని ఇంటింటికి ఆయోధ్య రాముని అక్షింతలు,ఆహ్వాన పత్రికలను బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో జిల్లా, పట్టణ కమిటి ప్రముఖులు పంపిణీ చేస్తున్నారు.ఈ నెల 22న ఆయోధ్యలో జరిగే ప్రాణప్రతిష్ట కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ఆహ్వానితులే అని ఆహ్వానిస్తున్నారు. ఇప్పటికే శ్రీకాళహస్తి పట్టణం నుంచి వందలాది మంది అయోధ్యకు చేరుకున్నారు.శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు నుంచి పంపిన అక్షింతలను ఇంటింటికి అందజేస్తూ శ్రీరాముని ఆశీస్సులు అందుకోవాలని సూచిస్తున్నారు.ఆయోధ్య శ్రీరామాలయ ప్రతిమలను పంపిణీ చేస్తున్నారు. అలాగే ట్రస్టు ద్వారా పంపిన ప్రసాదాలను అందిస్తున్నారు.ఈ కార్యక్రమాలకు మహిళల నుంచి విశేష స్పందన లభిస్తుంది.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్‌కుమార్,జిల్లా కార్యదర్శి,అసెంబ్లీ కో కన్వినర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర ఓబిసి మోర్చా సభ్యులు ఎస్‌వి రమణ, జిల్లా అధికార ప్రతినిధి అమ్మపాళెం రమణారెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు పగడాల ప్రతాప్, పట్టణ ప్రధాన కార్యదర్శి కోనేటి అయ్యప్ప, సీనియర్ నేతలు జివి అమర్‌నాథ్, కన్నా వెంకటేశ్వర్లు, యువమోర్చా నేతలు తానికొండ భరత్‌నాయుడు,సజ్జా హరీష్, కటికం చందు, నాని, అబ్దుల్లా, మురళి,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా రెడ్డి సంఘం

శ్రీకాళహస్తి రూరల్,జనవరి 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాజకీయ పార్టీలకు అతీ తంగా 'రెడ్డి సంఘాన్ని' ఏర్పాటు చేస్తు న్నామని శనివారం ఊరందూరు గ్రామంలో తెలుగుదేశం నాయ కుడు బొజ్జల సుధీర్‌రెడ్డిని కలసి వివరించారు. శ్రీకాళహస్తి నియోజక వర్గంలో రెడ్డి సామాజిక వర్గం అత్యధికంగా ఉందన్నారు. అయితే సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నామన్నారు. అందుకే ఓ సంఘాన్ని ఏర్పాటు చేసుకొని పేద రెడ్డి సామాజిక వర్గానికి సహాయ సహకారాలు అందించాలనే ప్రణాళికతో రూపొందించామన్నారు.ఈ సంఘం ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదన్నారు. కేవలం పేదరెడ్డి కుటుంబాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. వారికి సహాయం చేయాలనే లక్ష్యంతో పని చేయాలని వివరించారు.ఈ సందర్భంగా బొజ్జల సుధీర్‌రెడ్డిని సత్కరించారు. సంఘం సేవలకు తమ పూర్తి సహాయ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

త్వరలో భవానీ నగర్ రోడ్డు ప్రారంభం

కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, జనవరి 20, ప్రభాతవార్త

భవానీ నగర్ వద్ద జరుగుతున్న రోడ్డు త్వరలో ప్రారంభిస్తున్నట్లు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. శనివారం తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం పక్కన భవానీ నగర్ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతి టిటిడి పరిపాలనా భవనం ప్రహరి గోడను ఆనుకుని భవానీ నగర్ గుండా రైల్వే కాలనీ వైపుకు 500 మీటర్ల పొడవుతో వెలుతున్న కాలువను నూతనంగా నిర్మించడం జరిగిందని, దాని పై స్లాబ్ వేసి రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ రహదారి పూర్తి అయితే చుట్టు పక్కల చాలా ప్రాంతాలకు సౌకర్యవంతమైన రహదారిగా ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే కాలువను పటిష్టంగా నిర్మించి, దానిపై స్లాబ్‌ను వేయడంతో బాటు సిసి రోడ్డు పనులు కూడా పూర్తి అయినట్లు తెలిపారు. లైటింగ్ ప్రక్రియ దాదాపు పూర్తి అయ్యిందన్నారు. ఇక రోడ్డు పై రెడియం స్టిక్కర్లు, దర్మో ప్లాస్ట్ లైన్స్ వేయడంతో పూర్తి అవుతుందన్నారు. కమిషనర్ వెంట తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, కాంట్రాక్టర్ సహాస్ వున్నారు.

పుత్తూరులో మనగుడి పరిశుభ్రత

పుత్తూరురూరల్, జనవరి 20 ప్రభాతవార్త:

అయోధ్యలోని బాల రామునిప్రతిష్ట సందర్భంగా మన ప్రియతమ ప్రధాని మోదీ పిలుపు మేరకు మన పరిసరాల్లో ఉన్నటువంటి అన్ని దేవాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే పిలుపు మేరకు పుత్తూరు సంఘ్ పరివార క్షేత్రం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 5 గంటలకు పుత్తూరులోని కార్వేటినగరం రోడ్డులోని ఈశ్వరిగుడిలో మనగుడి పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. పుత్తూరులోని వివిధ క్షేత్రాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కోటకొండ బాబు, జిల్లా బీజేపీ కార్యదర్శి హరిబాబు, నగరి నియోజకవర్గ కన్వీనర్ మేకల సుబ్రహ్మణ్యం, టీచర్స్ సెల్ కన్వీనర్, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) జిల్లా చేనేత కార్మికసెల్ కార్యదర్శి వెంకటేష్, ఉమాపతి, గోవిందయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తలనీలాల ద్వారా రూ.1.73 లక్షల ఆదాయం

వడమాలపేట, జనవరి 20 ప్రభాతవార్త:

సదాశివకోనలో శివరాత్రి సందర్భంగా తలనీలాల వేలంలో రూ.1.73 లక్షలు ఆదాయం వచ్చినట్లు ట్రస్టు బోర్డు చైర్మన్ జయచంద్రన్ తెలిపారు. వడమాలపేట గౌరిశంకర్ దేవాలయం వద్ద శనివారం వేలం నిర్వహించారు. చైర్మన్ జయచంద్రన్ మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా భక్తులకు దర్శన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మార్చి 8వ తేదీ మహాశివరాత్రి, చిత్రపౌర్ణమి సందర్భంగా తలనీలాలు పోగు చేసుకునే హక్కు ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఏర్పేడు, పుత్తూరు, వడమాలపేట మండలాలకు చెందిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా సుదర్శన హోమం

వడమాలపేట, జనవరి 20 ప్రభాతవార్త:

వడమాలపేటలోని సంజీవరాయ దేవాలయంలో శనివారం సుదర్శన హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అయోధ్య శ్రీరామ మందిర విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో మూడు రోజులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం ఉదయం గోపూజ, సుదర్శన హోమం, సీతా సమేత రామచంద్రుల విగ్రహాలకు అభిషేకం చేసి పట్టు పీతాంబరాలు, పూలమాలతో అలంకరించి మంగళహారతులు ఇచ్చారు. భక్తులకు అన్నదానం చేశారు.

రాయలసీమ నవలల్లో వ్యాపార ధోరణి వుండదు..

సామాజిక జీవనం ప్రతిఫలిస్తుంది

ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి

తిరుపతి (క్రీడ), జనవరి 20, ప్రభాతవార్త

రాయలసీమ నవలల్లో వ్యాపార ధోరణి వుండదు.. సామాజిక జీవనం ప్రతిఫలిస్తుందని ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సెనేట్ హాల్‌లో ప్రసిద్ధి సాహితీవేత్త తల్లంపుల్లన్న గుప్త ధర్మనిధి ఉపన్యాసం నిర్వహించారు. ఈ సదస్సులో రాయలసీమ నవలా సాహిత్యం – విశిష్టత అనే అంశంపై ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విమర్శ అనే నిష్టూరమైన ప్రక్రియను ఎంచుకొని 50 ఏళ్లుగా కొనసాగిస్తున్నానని, ప్రాంతీయ సాహిత్య అధ్యయనం విశ్వవిద్యాలయాల్లో ప్రవేశ పెట్టే క్రమంలో ఎన్నో సమస్యల్ని ఎదుర్కొన్నానని, తెలంగాణ వారు ప్రాంతీయ సాహిత్య అధ్యయనంలో ముందున్నారని, ఆలస్యంగా నైనా రాయలసీమ సాహిత్యంపై పరిశోధన మొదలైందని తెలిపారు. రాయలసీమ నుండి సుమారు వేయి నవలలు

ఐదు లక్షల అక్రమ మద్యం స్వాధీనం : ఇద్దరు అరెస్టు

గంగవరం, జనవరి 20, ప్రభాతవార్త : గుట్టు చప్పుడు కాకుండా కారులో అక్రమ మద్యంను రవాణా చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి కారుతో సహా భారీగా మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సిఐ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో స్ఐ ప్రతాప్‌రెడ్డి సిబ్బందితో కలిసి మండలంలోని పత్తికొండ సమీపంలోని బస్‌స్టాప్ వద్ద బెంగళూరు చెన్నై జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తుండగా కర్ణాటక వైపు నుండి వస్తున్న ఓమిని కారును అందిన సమాచారం మేరకు వాహనాన్ని తనిఖీ చేయగా బెస్తగానిపల్లెకి చెందిన కేశవులు, కురప్పల్లెకు చెందిన గంగాధర్‌లు కారులో 5000 టెట్రా ప్యాకెట్లను అక్రమంగా తనిఖీల్లో పట్టుపడినట్లు ఆయన తెలిపారు.వారిని అదుపులోకి తీసుకొని విచారించగా మండలంలోని పసుపత్తూరు పంచాయతీ కురప్పల్లెకు చెందిన గిరి(38)అనే వ్యక్తి సూచనల మేరకు కేశవులు,గంగాధర్‌లు గిరికి చెందిన ఓమిని కారులో కర్ణాటక రాష్ట్రం నంగిలిలోని దీపిక మద్యం దుకాణం నుండి క్యాషియర్ శేఖర్ అనే వ్యక్తి ద్వారా కర్నాటక మద్యంను రవాణా చేసి కురప్పల్లెకు చెందిన బాబు, హరి,నాయని చెరువుకు చెందిన మణి, పత్తికొండకు చెందిన వెంకట్రామయ్య,బైరెడ్డిపల్లె మండలం లక్కనపల్లెకు చెందిన నందకుమార్‌లు వీరు అందరూ ఒక ముఠాగా ఏర్పడి కర్ణాటకలో తక్కువ ధరలకు మద్యం కొనుగోలు చేసి మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో అధిక లాభాలకు విక్రయించ వారని తెలిపారు. వీటి ద్వారా వచ్చే లాభాల్లో తక్కువ సమయంలో ధనవంతులుగా మారిపోవలని దురాశతో ఇలా కటకటాల పాలై జీవితాలను నాశనం చేసుకున్నారని ఆయన తెలిపారు. తనిఖీల్లో రూ.5లక్షలు విలువ చేసే అక్రమ మద్యంతో పాటు రూ.3లక్షల విలువ చేసే కారును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. పరారీలో ఉన్న 7మంది నిందితుల కోసం గాలిస్తున్నామని, త్వరలోనే అదుపులోనికి తీసుకొని నిందితులపై పిడి యాక్ట్ నమోదు చేస్తామన్నారు.

ఆత్మకూరు నుండి ఆనం, వెంకటగిరి నుండి నేను పోటీ చేస్తున్నాం

మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, జనవరి 20 ప్రభాతవార్త : ఆత్మకూరు నుండి ఆనం రామనారాయణ రెడ్డి, వెంకటగిరి నుండి నేను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. ఇద్దరం మెజారిటీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేసారు. వెంకటగిరిలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన కదలిరా బహిరంగ సభ పోలేరమ్మ జాతరకు వచ్చిన భక్తులు వలే సభకు జనం వచ్చారని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వెంకటగిరి పట్టణం జన సమూహంగా మారిందన్నారు. ఎండను కూడా లెక్కచేయకుండా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని విన్నారని తెలిపారు. సమావేశంలో మాజీ ఏఎంసి చైర్మన్ రాజేశ్వర రావు, జనసేన జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వర రావు, నాయకులు విశ్వనాథం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బోగస్ ఓటరుకార్డులతో...తెలుగుయువత వినూత్న నిరసన

తిరుపతి,జనవరి 20ప్రభాతవార్త: తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో కుప్పలు కుప్పలుగా నమోదైన దొంగ ఓట్లు తొలగించే వరకు కొత్త ఓటర్ల జాబితా ప్రకటించవద్దని తిరుపతిలో తెలుగుయువత నాయకులు శనివారం వినూత్నంగా నిరసన తెలిపారు. దొంగ ఓట్లు నమోదులో ఇప్పటికే అధికార పార్టీనేతలు అధికారులను భయపెట్టి ఇబ్బందికి గురిచేస్తున్నారని, అయితే దొంగ ఓట్లు తొలగించేవరకు కొత్త జాబితా ప్రకటనచేయరాదని ఎన్నికల కమిషన్‌కు తెలుగుయువత నాయకులు విజ్ఞప్తి చేశారు. దొంగ, బోగస్ ఓట్లపై ఏకంగా చాంతాండంత జాబితాను చేతుల్లో పట్టుకుని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు, టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు అక్షింతల కృష్ణయాదవ్, కొట్టేహేమంత్ రాయల్, పెరుమాళ్ మధుబాబు, ఆర్‌పి శ్రీనివాసులు, తోటవాసు, శ్రీరామ్‌బాబి, లోకేష్‌రాయల్, నవీన్, యుగంధర్, సురేష్ తదితరులు వినూత్నంగా నిరసన తెలిపారు.

తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు

చంద్రగిరి, జనవరి 20 ప్రభాతవార్త: శ్రీనివాసమంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారిని ఆలయ అర్చకులు వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాల అర్చనాది కైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఒ వరలక్ష్మి, ఏఈఒ యం.గోపినాద్, సూపరింటెండెంట్ నర్రా మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఆలయ సిబ్బంది డి.వి.మురళికృష్ణమాచార్యులు, సంతాన కృష్ణన్, డాక్టర్ లక్ష్మి రాజేష్, విష్ణు, ఓయస్‌డబ్ల్యు మూర్తి, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామమందిర అక్షింతలు పంపిణి

ఏర్పేడు, జనవరి 20 ప్రభాతవార్త; మండలంలోని కందాడ పంచాయతీ పరిధిలోని సదాశివపురం గ్రామంలో శనివారం హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు అద్దూరు శంకర్‌రెడ్డి అయోధ్య శ్రీరామ మందిర అక్షింతలను ప్రజలకు పంపిణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భగవంతుని పట్ల భక్తి భావంతో ఉండాలని, అప్పుడే సమాజానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శిల్పారామంలో చేనేత, హస్తకళా మేళా

తిరుచానూరు, జనవరి 20 ప్రభాతవార్త :శిల్పారామంలో చేనేత, హస్తకళల మేళా ప్రదర్శన, అమ్మకాలు శనివారం ప్రారంభించారు. శిల్పారామం ఏఒ ఖాధర్ వల్లి సమాచారం మేరకు దాదాపు 20 మంది కళాకారులచే తమ ఉత్పత్తులను 15 రోజులు పాటు ప్రదర్శన, విక్రయాల మేళా శిల్పారామం వేదికగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా జైపూర్‌కి చెందిన బెడ్ షీట్స్, సహరంగపూర్ ఉత్తరప్రదేశ్‌కి చెందిన చెక్కతో తయారుచేసిన గృహాలంకరణ వస్తువులు, కలంకారి చీరలు, మీరట్ నుండి వచ్చిన చెప్పులు, మన రాష్ట్రానికి చెందిన కొండపల్లి బొమ్మలు, కడపకి చెందిన చేనేత టవల్స్, కాటన్ షర్ట్స్, ఖాధీ టాప్, షోలాపూర్ చెప్పులు, హైదరాబాద్‌కి చెందిన హ్యాండ్బులాక్ ప్రింటెడ్ చీరలు, డ్రెస్ మెటీరి యల్స్ మొదలైన ఉత్పత్తులు మేళాలో విక్రయించనున్నారు. శిల్పారాయం ఏఒ మాట్లాడుతూ తిరుపతి ప్రజలు విచ్చేసి హస్త కళ ఉత్పత్తి మేళాను సందర్శించి వర్తకులకు ఆదరించాలని కోరారు.

ఆధ్యాత్మికనగరంలో...గోవిందనామభజన

తిరుపతి,జనవరి 20ప్రభాతవార్త: ఆధ్యాత్మికనగరం తిరుపతిలో శనివారం సాయంత్రం రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి ఆధ్వర్యంలో గోవిందనామ భజన చేశారు. గతంలో నగరంలో భక్తిఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేందుకు ప్రతి శనివారం గోవిందనామాలతో భజనలు, ఊరేగింపులు జరిగేవని, ఇప్పుడు మళ్ళీ ఆ సంస్కృతిని తీసుకువస్తున్నామన్నారు. రాయలసీమ రంగస్థలి కళాకారులు నుదుటన తిరునామం ధరించి,వేంకటేశ్వరస్వామి చిత్రపటం, గరుడపటంతో నగరంలోని పురవీధుల్లో కళాకారులు కెవిన్ రాజా, కస్పాపద్మనాభం, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, అక్కిపల్లి మునికృష్ణయ్య యాదవ్, హరినాథ్, వాసు, పొన్నాలజేజిరెడ్డి,భజనకళాకారులు పాల్గొన్నారు.

అయోధ్యరామమందిరం ప్రారంభోత్సవ వేళ

తిరుపతి,జనవరి 20ప్రభాతవార్త: భారతీయ సనాతన హిందూ ధర్మం ఆచరణ మేరకు అయోధ్యలో భవ్యమైన రామమందిరం ప్రారంభోత్సవ వేళ ఆధ్యాత్మికనగరం తిరుపతిలోని ఆలయాలన్నీ పరిశుభ్రతకు నోచుకుంటున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు పుణ్యక్షేత్రం తిరుపతిలోని రామాలయాలు, ఇతర ఆలయాలను రాయలసీమ రంగస్థలి,బిజెపి నాయకులు శనివారం నుండి శుద్ధిచేయడం ప్రారంభించారు. శనివారం ఉదయం పెద్దకాపువీధిలోని శ్రీరామభజన మందిరంలో ప్రత్యేకంగా ఆలయాన్ని శుద్ధిచేసి, అనంతరం ప్రత్యేక భజనలు చేశారు. ఆలయ పాలకమండలి సభ్యులు గోపాల్‌రెడ్డి, నల్లందుల జితేంద్రనాథరెడ్డి, దొడ్డారెడ్డి మురళిరెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి, డాక్టర్ శ్రీహరిరావు, పెనుబాల చంద్రశేఖర్, పాటిబండ మురళి, డిఎంకె గణేశ్, జనార్ధన్‌రెడ్డి, కామేస్‌రాయల్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామమందిరంకు...తిరుపతిలో సంఘీభావ ప్రదర్శన

తిరుపతి,జనవరి 20ప్రభాతవార్త: హిందువులు దాదాపు 500ఏళ్ళుగా నిరీక్షిస్తున్న ఆధ్యాత్మిక ఆలయం అయోధ్య శ్రీరామమందిరం ప్రారంభోత్సవ వేళ హిందువులు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా పుణ్యక్షేత్రం తిరుపతి నగరంలో రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి ఆధ్వర్యంలో భజనకళాకారులు నగరంలో భజనలు,రామనామంతో ఊరేగింపుగా వెళ్ళారు.

తిరుపతి ఆర్‌టిఓగా ఆదినారాయణ

తిరుపతి,జనవరి 20ప్రభాతవార్త: తిరుపతి జిల్లా రవాణా అధికారి(ఆర్‌టిఒ)గా ఆదినారాయణరెడ్డి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు శనివారం ఆయన తిరుపతిలోని కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీతారామిరెడ్డికి ఉపరవాణాఅధికారిగా పదోన్నతి లభించింది. గూడూరు ఆర్‌టిఒగా ఉన్న ఆదినారాయణెడ్డికి తిరుపతి ఆర్‌టిఒగా అదనపు బాధ్యతలు ప్రభుత్వం అప్పగించింది.

సచివాలయ వ్యవస్థ యావత్ దేశానికీ ఆదర్శం

రైతుభరోసా, నాడు నేడు, విలేజ్ క్లినిక్స్ భేష్
పంచాయతీ రాజ్ డిప్యూటీ సెక్రటరీ ఆనంద్

చంద్రగిరి, జనవరి 20 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సచివాలయ వ్యవస్థ యావత్ దేశానికే ఆదర్శమని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రతినిధులు ముక్తకంఠంతో చెబుతున్నారని పంచాయతీ రాజ్ డిప్యూటీ సెక్రటరీ ఆనంద్ అన్నారు. సచివాలయ వ్యవస్థ హెల్తీ విలేజ్‌పై తిరుపతిలో మూడు రోజుల వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మూడవ రోజున శనివారం క్షేత్ర స్థాయి పరిశీలనకు తొండవాడకు వివిధ రాష్ట్రాల అధికారులు, ప్రజా ప్రతినిధులు రావడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 48 మంది అధికార, ప్రజాప్రతినిధులు పాల్గొని సచివాలయ సిబ్బందితో నిర్వహించిన ముఖాముఖీలో సచివాలయ వ్యవస్థ పనితీరు, నాడు నేడు, వేస్ట్ మేనేజ్‌మెంట్, సురక్షిత నీటి సరఫరా, రైతు బజార్, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్స్ అధికారులతో మాట్లాడి నిర్వహణ పనితీరును తెలుసుకున్నట్లు తెలిపారు. అంతకు ముందు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సర్పంచ్ మల్లం దీపిక చంద్రమౌళి రెడ్డి మాట్లాడుతూ హెల్తీ విలేజ్ వర్క్ షాపులో భాగంగా ప్రత్యక్ష పరిశీలనకు వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులకు తొండవాడ ప్రజలు స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. పంచాయతీలో సచివాలయ వ్యవస్థ ద్వారా నిర్వహించ బడుతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం ప్రతినిధులు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాటిని ప్రజలకు అందిస్తున్న తీరుతెన్నులు దేశానికే ఆదర్శమని కొనియాడారు. వీటిపై తమ రాష్ట్రాలలో భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలను తమ ప్రభుత్వాలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నశ్రీన్‌బేగం, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో అరుణాచల ఆలయానికి శోభాయాత్ర

సదుం,జనవరి 20 ప్రభాతవార్త : మండల పరిధిలోని సదుం, రెడ్డివారిపల్లె,భట్టువారిపల్లె, నాయనపాకాల రోడ్డుకు చెందిన పలువురు భక్తులు శుక్రవారం రాత్రి సదుం నుంచి జాండ్రపేటలోని అరుణాచల శివ ఆలయానికి శోభాయాత్ర నిర్వహించారు. కాలేజి రోడ్డులోని ఓం శక్తి ఆలయం నుంచి బయలు దేరి వారు దారి పొడవునా భక్తి శ్రద్ధలతో పాటులు పాడుతూ, నృత్యాలు చేస్తు దీపాలు వెలిగించుకుని బ్యాండు మేళాలతో ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో శివుడికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో పాటలు పాడి, భజనలు చేశారు. దాదాపు 500 మంది భక్తులు ఈ శోభాయాత్రలోపాల్గొన్నారు. ఆలయాన్ని వివిధ రకాల పూలు, విద్యుద్దీపాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సురేంద్రరెడ్డి,తో పాటు రెడ్డివారిపల్లె సర్పంచి హనుమంతురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ధనంజయరెడ్డి, శివారెడ్డి, కువైట్ హరినాధరెడ్డి, శంకరయ్య,పిచ్చుక క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుని సేవలో కేంద్ర న్యాయశాఖ కంపెనీ లా ట్రిబ్యునల్ మెంబర్

కాణిపాకం, జనవరి 20 ప్రభాతవార్త: కేంద్ర న్యాయశాఖ కంపెనీ లా ట్రిబ్యునల్ మెంబర్ వెంకట రామకృష్ణ బద్రీనాథ్ నాదులు శనివారం కుటుంబ సమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు ఏఈఒ హరిమాధవరెడ్డి, ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఐరాల తహశీల్దార్ సుశీల, ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్ పెక్టర్ విఘ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

గణనాధుని సేవలో దుర్గగుడి ఛైర్మన్, ద్వారకా తిరుమల ఈఓలు

కాణిపాకం, జనవరి 20 ప్రభాతవార్త: విజయవాడ శ్రీదుర్గా మల్లేశ్వరస్వామివారి దేవస్థానం ఛైర్మన్ రాంబాబు, ద్వారకా తిరుమల దేవస్థానం ఈఒ త్రినాధ రావులు శనివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు ఏఈఒ ధనుంజయ,ఆలయ మర్యాదలతో రాజ గోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఐరాల తహశీల్దార్ సుశీల, టెంపుల్ ఇన్స్ పెక్టర్ రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి మూడు లక్షలు విరాళం

కాణిపాకం, జనవరి 20 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ముగ్గురు భక్తులు శనివారం మూడు లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు కుప్పంకు చెందిన భవాని ప్రియ అనే భక్తురాలు 1,00,116 రూపాయలను చెక్ రూపంలో, చెన్నైకు చెందిన జ్ఞానశేఖర్, తిరుపతికి చెందిన విజయగౌరి అనే భక్తురాలు చెరో 1,00,116 రూపాయల వంతున నగదు రూపంలో నిత్యాన్నదాన పథకంకు విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాలను కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్‌లు కోదండ పాణి, వాసులకు అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్స్ పెక్టర్ విఘ్నేష , దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

మేరిగ మురళి గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి

- వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

గూడూరు, జనవరి 20 ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో ఎంఎల్ఏ మేరిగ మురళీధర్‌ను గూడూరు ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయా లని వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. గూడూరు పట్టణం సనత్‌నగర్‌లోని ఎంఎల్ఏ మేరిగ మురళీధర్ నివాసంలో శనివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా మేరిగ మురళీధర్ పోటీ చేస్తున్నారని తెలిపారు. తిరుపతి జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సూళ్లూరుపేటలో కిలివేటి సంజీవయ్య పోటీ చేస్తున్నారని ఆయన తెలిపారు. 70 సీట్లు ప్రకటిస్తే ఒక్క గూడూరులోనే అసంతృప్తి లేదని, అందరికీ ఇష్టమైన వ్యక్తి, ఆమోదయోగ్యుడు మేరిగ మురళీధర్ గెలుపుపై దృష్టి పెట్టి మంచి మెజార్టీతో గెలిపించుకొని జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకాని నిజం చేయాలని కోరారు. మాజీ సీఎం చంద్రబాబు వెంకటగిరి సభ వెలవెలబోయిందని అన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ జడ్పీటీసీగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన తాను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ధైర్య సాహసాలను చూసి వైసీపీలో చేరానని చెప్పారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్న నాయకులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేయూతనిచ్చారని తెలిపారు. గూడూరు నియోజకవర్గంలో రెండు కుటుంబాల పెద్దలు, నాయకులు, ప్రజలు తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, వైసీపీ నాయకులు, మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో పనులు తనిఖీ చేసిన కమీషనర్

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త: చిత్తూరు నగర పాలకసంస్థ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు సౌకర్యాలు కల్పించే పనులు శరవేగంగా పూర్తి చేయాలని ఎఇఆర్ఓ, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. కొంగారెడ్డిపల్లి పరిధిలోని 25, 26, 47, 50, 52 పోలింగ్ కేంద్రాలను కమీషనర్ డాక్టర్ జె.అరుణ శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఎలక్ట్రికల్, నీటి సరఫరా, ర్యాంపుల నిర్మాణ పనులను ఆమె తనిఖీ చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుద్దీకరణ, ఫర్నిచర్, నీటి సరఫరా, మరుగుదొడ్లు, ర్యాంప్ సౌకర్యం కచ్చితంగా వుండాలని కమీషనర్ ఆదేశించారు. అలాగే షర్మన్ బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ ఐటిఐల్లోని పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఎలక్ట్రికల్ పనులను ఆమె తనిఖీ చేసి పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై ఇంజనీరింగ్ అధికారులకు ఆమె పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇ గోమతి, డిఇ రమణ, ఎఇ రజని, వార్డు అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రెడ్డప్ప మాకొద్దు

- పాలసముద్రం వైకాపా నాయకులు అధిష్టానంకు అల్టిమేటం

పాలసముద్రం, జనవరి 20 ప్రభాతవార్త: జిడినెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా అభ్యర్థిగా ఎంపీ రెడ్డప్ప తమకు అవసరం లేదని డిప్యూటీ సిఎం నారాయణ స్వామికే మళ్ళీ అభ్యర్థిత్వం కేటాయించాలని పాలసముద్రం మండల వైకాపా నాయకులు పార్టీ అధిష్టానానికి అల్టిమేటం జారీ చేశారు. పాలసముద్రంలో శనివారం వైకాపా నాయకులు విలేకరులతో మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 4వ జాబితాలో చిత్తూరు ఎంపీగా ప్రస్తుత డిప్యూటీ సిఎం నారాయణస్వామిని, జిడినెల్లూరు వైకాపా అభ్యర్థిగా ప్రస్తుత ఎంపీ రెడ్డప్పను ఖరారు చేసి నిర్ణయం తీసుకోవడం సరైనది కాదన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలను డిప్యూటీ సిఎం నారాయణస్వామి అభివృద్ధి చేశారన్నారు. సిఎం తన నిర్ణయంను మార్చుకొని చిత్తూరు ఎంపీ అభ్యర్థిగా రెడ్డప్ప, జిడినెల్లూరు అసెంబ్లీ అభ్యర్థిగా డిప్యూటీ సిఎం నారాయణస్వామిని ప్రకటించాలని కోరారు. సమావేశంలో మండల వైకాపా అధ్యక్షుడు తులసీయాదవ్, జడ్పీటిసీ అన్బుగలన్, ఆర్‌బికె ఛైర్మన్ పోలయ్య, సీనియర్ నాయకులు చందర్‌రాజు, సుబ్రమణ్యం, బాబు, ఆనంద్, వెంకటేశులు, షణ్ముగంరెడ్డి, వేణు, ధనంజయరెడ్డి, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సామాజికసేవలో "జిజెఎం ఫౌండేషన్"

-అభాగ్యులకు ఆపన్నహస్తం
- పేద బడుగువర్గాల సంక్షేమానికి పెద్దపీట
- టిడిపిలో ఊపు తీసుకొచ్చిన 'గురజాల' జగన్‌మోహన్

ఒంశక్తిభక్తులుమేల్‌మరవత్తూరు వెళ్లడానికి ఏర్పాటుచేసిన బస్సుకు - స్మశానవాటికలో అత్యాధునిక ఎలక్ట్రికల్ బర్నింగ్ మిషన్ -నారాలోకేష్ యువగళం ముగింపు యాత్రకు ఏర్పాటు

చిత్తూరురూరల్, జనవరి20 ప్రభాతవార్త: సొంతలాభం కొంత మానుకో.. పొరుగువానికి తోడుపడవోయి... అంటూ గురుజాడ అప్పారావు జాడలో చిత్తూరులో జిజెఎంఫౌండేషన్ సామాజిక సేవే పరమా వధిగా ముందుకు సాగుతోంది. కుల,మత రాజకీయాలకు అతీతంగా అభాగ్యులకు ఆపన్నహస్తం అందిస్తూ ప్రతి రోజూపేద,బడుగు,బలహీనవర్గాల సంక్షేమం కోసం లక్షలాది రూపాయల తన సొంత నిధులను జిజేఎన్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు సాయమందిస్తున్నారు. గత ఎన్నికల్లో తెలుగు దేశం ఓటమి తరువాత పార్టీనాయకులు, కార్యకర్తలు స్తబ్దుగా వుండిపోయారు. ముఖ్యంగా జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఎవ్వరికీబాధ్యతలు అప్పగించకపోవడంతో పార్టీ పరిస్థితి చుక్కానిలేని నావలా తయారైంది. ఈ తరుణంలో చంద్రబాబు నాయుడు వీరాభిమాని గురజాల జగన్‌మోహన్ చిన్న వయస్సులోనే బెంగుళూరులో ప్రముఖ వ్యాపార, పారిశ్రామిక వేత్తగాఎదిగి తన సంపాదనతో ప్రజాసేవకు జిజేఎన్ ఫౌండేషన్ ట్రస్ట్‌ను స్థాపించి తన సొంత నియోజకవర్గం చిత్తూరు తో పాటు పూతలపట్టు, గంగాధర నెల్లూరు నియోకవర్గాలలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు తెలుగుదేశం పార్టీలో జోష్ తీసుకొచ్చారు. సాయం కోసం తనవద్దకు వచ్చే ప్రతి ఒక్కరికీ తన వంతు సాయంగా విరాళాన్ని అందిస్తు న్నారు. చిత్తూరు స్మశాన వాటికకు సుమారు 40 లక్షల రూపాయల విలువగల ఎలక్ట్రికల్ బర్నింగ్ మిషన్‌ను విరాళంగా అందజేశారు.అలాగే మేల్‌మరవత్తూరు యాత్రకోసం వంద లాది ఆర్టీసి బస్సులను సమకూర్